నేటి నుంచి సామూహిక దీపోత్సవం

సుభాష్‌నగర్, నవంబర్3: ఈనెల 4 నుంచి డిసెంబర్ 1 వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి 7గంటల వరకు బ్రహ్మపురి బడా రాంమందిరం, సారంగపూర్ హనుమాన్ మందిరాల్లో జిల్లా దేవాదాయ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో కార్తీక సామూహిక దీపోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఫిట్ పర్సన్ అధికారి జి.వేణు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 9న బడారాం మందిరం వద్ద సహస్ర నాగవళ్లి పత్రార్చన, 14న కోనేరు వద్ద దీపోత్సవం, 15న కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని లక్షదీపోత్సవం, 16న విష్ణు సహస్రనామ పారాయణం, 19న మణ్యసూక్త అభిషేకం తదితర ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరుకావాలని సూచించారు.

సమాజ హితమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

మాట్లాడుతున్న వెంకటేశ్

సుభాష్‌నగర్, నవంబర్3: సమాజ హితమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని దక్షిణ మధ్యక్షేత్ర ప్రతినిధి టీఎస్ వెంకటేశ్ అన్నారు. ఆదివారం శివాజీనగర్ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో ఆర్ఎస్ఎస్ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో సాంఘిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన వెంకటేశ్ ప్రసంగం చేశారు. ఈనెల 10న జిల్లా కేంద్రంలో స్వయం సేవకుల భారీ పథ సంచాలన్ కార్యక్రమం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో నగర ప్రతినిధి అర్గుల సత్యం, సుమిత్ వెంకటేశ్ పాల్గొన్నారు.

నవలా రచయిత లక్ష్మణ్‌కు డాక్టరేట్

డాక్టరేట్ పురస్కారం అందుకుంటున్న లక్ష్మణ్

సుభాష్‌నగర్, నవంబర్3: జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌కు చెందిన నవలా రచయిత పోతునూరి లక్ష్మణ్‌కు డాక్టరేట్ పట్టాను రాజస్థాన్ సన్‌రైజ్ యూనివర్సిటీ ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అందజేసినట్లు తెలంగాణ గాయత్రి ధార్మిక వేదిక అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, అరుణ ఆదివారం తెలిపారు. రెండు నవలలు, రెండు కవితా సంపుటాలను రచించిన లక్ష్మణ్ ఓయూ నుంచి ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎల్ఎల్‌బీ పూర్తి చేసి ధర్పల్లి ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ప్రలోభం నవలకు రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతిని ఇటీవల అందుకున్నారు.

దళారులకు విక్రయించాక కొనుగోళ్లా?

ధర్పల్లి, నవంబర్ 3: వరి కోతలు ప్రారంభమై నెల దాటినా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ధాన్యాన్ని రైతులు దళారులకు విక్రయించుకున్నారని బీఆర్ఎస్ దుబ్బాక గ్రామశాఖ అధ్యక్షుడు కోతి శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని దుబ్బాక గ్రామంలో 15, 20 రోజుల క్రితం ప్రభుత్వం రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించినప్పటికీ కొనుగోళ్లు చేపట్టలేదని అన్నారు. రైతులు దళారులకు విక్రయించిన తర్వాత ఆదివారం నుంచి కొనుగోళ్లు చేపట్టారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా అలసత్వం ప్రదర్శించారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

ఘనంగా కార్తీక దీపారాధన


ఉత్తర తిరుపతి క్షేత్రంలో దీపారాధనలు

సుభాష్‌నగర్, నవంబర్3: జిల్లా కేంద్రంలోని వైష్ణవ, శైవాలయాల్లో మహిళలు ఆదివారం ఉదయం, సాయంత్రం దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. గంగాస్థాన్ ఫేస్-2 ఉత్తర తిరుపతి క్షేత్రం, సుభాష్‌నగర్ రామాలయం, కంఠేశ్వర్ నీలకంఠేశ్వరాలయం, నెహ్రూ పార్కు శంభులింగేశ్వరాలయం, బ్రహ్మపురి పెద్ద రాంమందిరంలతో పాటు ఆర్మూర్‌రోడ్ మురళీ కృష్ణ ఆలయం, రోకడ్ హనుమాన్ ఆలయాల్లో స్వస్తిక్, ఓంకారం తదితర రూపాల్లో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు.

నేడు పూజా సామగ్రి పంపిణీ

నేడు(సోమవారం) కార్తీక మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రాల్లో దీపారాధనలు చేయడానికి అవసరమైన పూజా సామగ్రిని ఉచితంగా అందజేస్తున్నట్లు నీలకంఠేశ్వరాలయం ఈవో రవీందర్ గుప్తా తెలిపారు.

ఆకాశ దీపానికి పూజలు

ఆదివారం రాత్రి నెహ్రూపార్కు సమీపంలో ఉన్న శంభులింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆకాశ దీపానికి ప్రత్యేక పూజలు చేసి దీపోత్సవం నిర్వహించారు. ఆలయ ఈవో రవీందర్‌గుప్తా , భక్తులు, పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ

జిల్లా కేంద్రంలోని నీలకంఠేశ్వర స్వామి దేవాలయం, రఘునాథ గోశాలలో ఇందూరు గోసేవా సమితి ప్రతినిధులు గోమాతకు ప్రత్యేక పూజలు చేసి ధూపదీపనైవేద్యాలు సమర్పించారు. కార్తీక మాసంలో గోవులను సేవించడంతో గోఅనుగ్రహంతోపాటు సకల దేవతల ఆశీస్సులు లభిస్తాయని అన్నారు. ప్రతి ఆదివారం జిల్లా కేంద్రంలోని గోప్రాంగణాలను శుభ్రం చేసి గోపూజ చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో 11 మంది దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

ఇస్కాన్ ఆధ్వర్యంలో గోవర్ధన పూజ

నిజామాబాద్ ఇస్కాన్ శాఖ ఆధ్వర్యంలో గోవర్ధన పూజ నిర్వహించారు. ఇస్కాన్ జిల్లా అధ్యక్షుడు సిద్ద బలరాందాస్ మాట్లాడుతూ భజన, కీర్తన, గోవర్ధన పూజ, కార్తీక దీపారాధన, అన్నదానం కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో జగిత్యాల, కామారెడ్డి, బాన్సువాడ ఇస్కాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పుణ్యప్రదం కార్తికం

కార్తీకమాసంలో చేసే దానాలు, స్నానాలకు విశేష ప్రాముఖ్యత ఉంటుందని ప్రముఖ ధార్మిక వేత్త శశికాంత్ జోషి అన్నారు. నగరంలోని ఆర్య నగర్ ఎఫ్‌సీఐ కాలనీ అభయ వీర హనుమాన్ మందిర కమ్యూనిటీ హాల్‌లో కార్తీక మాస విశిష్టతపై ప్రసంగం చేశారు.

ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సంఘ నాయకులు

ఖలీల్‌వాడి, నవంబర్ 3: ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సర్వేలో ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులనే కాకుండా రాష్ట్రంలోని అందరు ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేయాలని సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వెంకటేశం అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. పీఆర్‌సీలో ఎస్‌జీటీ, ఎస్ఏల మధ్య వేతన వ్యత్యాసం తగ్గించి మెరుగైన వేతనాలు అందించాలని, 10వ తరగతి పరీక్ష విధులు, మూల్యాంకనం వంటి విధుల్లో ఎస్‌జీటీలను భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి తరగతికీ ఒక ఉపాధ్యాయుడు, ప్రతి పాఠశాలకూ ప్రధానోపాధ్యాయుడిని కేటాయించాలని, బీఈడీ, డీఈడీ విద్యార్హతలతో కాకుండా కామన్ సీనియారిటీ ప్రకారం ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరారు. సమావేశంలో మధుసూదన్ రావు, గంగాప్రసాద్, ప్రతిభ, అరుణ, సురేశ్‌రెడ్డి, రవీందర్, సాగర్, ప్రభాకర్, రాములు పాల్గొన్నారు.

జిల్లా కార్యవర్గం ఎన్నిక

జిల్లా అధ్యక్షుడిగా ఎం.వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా ఎ.గంగాప్రసాద్, మహిళా అధ్యక్షురాలిగా ప్రతిభ, ప్రధాన కార్యదర్శిగా అరుణ, రాష్ట్ర కార్యదర్శిగా వై. శ్రీనివాస్‌రెడ్డి, నరేశ్, కోశాధికారిగా బాదావత్ మోహన్, ఉపాధ్యక్షులుగా ప్రదీప్ రాజ్, డి.అశోక్, గౌరవ అధ్యక్షుడిగా నరేందర్, కార్యదర్శిగా వినోద్, రోజా, సంధ్యారాణి, రాజ్యలక్ష్మిని ఎన్నుకున్నారు.

రేషన్‌షాపు ప్రారంభం

డిచ్‌పల్లి, నవంబర్ 3: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ షాప్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్ ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని రేషన్ డీలర్ రేకులపల్లి స్వాతికి సూచించారు. కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ ధర్మగౌడ్, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవకరుణ, యువజన కాంగ్రెస్ నాయకులు చౌకి వెంకటేష్, శంకర్‌గౌడ్, బండి లక్ష్మి, శేరు లింగం పాల్గొన్నారు.

నియామకం

కంఠేశ్వర్, నవంబర్ 3: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ సెపక్‌తక్రా అసోసియేషన్ ఎన్నికల్లో జిల్లా కార్యదర్శి గాదరి సంజీవ్‌రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, చామకూర బాగారెడ్డి సభ్యుడిగా ఎన్నికయ్యారని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశ వేణు ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని పలువురు అభినందించారు.

నేడు ప్రజావాణి

కంఠేశ్వర్, నవంబర్ 3: ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రజావాణిలో అధికారులకు సమర్పించి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.

నియామక పత్రాలు అందజేత

సమావేశంలో సంఘ నాయకులు

ఖలీల్‌వాడి, నవంబర్ 3: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతన్‌కర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో పలువురికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ నియామక పత్రాలను అందజేశారు. జిల్లా కార్యహాక కార్యదర్శిగా మండె మోహన్, జిల్లా జాయింట్ సెక్రటరీగా నగేశ్ యాదవ్, బీసీ జర్నలిస్ట్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా జట్టి గోవిందరాజుకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగుల మురళి, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, నాయకులు చింతకాయల రాజు, సురేశ్, ఆమంద్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి

పోతంగల్, నవంబర్ 3: గెలుపు ఓటములు సహజమని, పోటీల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలో నాయకుడు గంధపు రాజు, భజరంగ్ దత్తు ఏర్పాటు చేసిన పీఎస్ఆర్ కేబీఆర్ వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు ఆదివారం ఎమ్మెల్యే పోచారం, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుతోకలిసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు శంకర్ పటేల్, పుప్పాల శంకర్, ఏఎంసీ చైర్మన్ హన్మంతు, గంధపు పవన్, శాంతిశ్వర్ పటేల్, గంట్ల విఠల్, మన్సూర్, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

స్కాట్స్, గైడ్స్ తృతీయ సోపాన్ పరీక్ష శిబిరానికి విద్యార్థులు

సిరికొండ, నవంబర్ 3: హైదరాబాద్ స్కాట్స్, గైడ్స్ ప్రధాన కేంద్రంలో నిర్వహించనున్న తృతీయ సోపాన్ పరీక్ష శిబిరానికి సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఆరుగురు స్కౌట్స్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. పరీక్ష శిబిరంలో పాల్గొనే పాఠశాలకు చెందిన అద్వైత్‌రెడ్డి, రిషి, రమనీశ్, స్నేహిత్, సాత్విక్, యువరాజ్ పటేల్‌ను స్కౌట్స్, గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె.సాల్మన్ ప్రిన్సిపాల్ నర్సయ్య అభినందించారు. ఈ సందర్భంగా సాల్మన్ మాట్లాడుతూ తృతీయ సోపాన్ పరీక్ష స్కౌట్స్, గైడ్స్‌లో తొలి మెట్టు అని, ఉన్నత అర్హతలు, భవిష్యత్ చదువులకు దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులు నేర్చుకున్న అంశాలను పరీక్షా శిబిరంలో నైపుణ్యంతో ప్రదర్శించి ఉత్తీర్ణత సాధించేందుకు ప్రయత్నించాలని సూచించారు. కార్యక్రమంలో గంగారెడ్డి, అనిల్, గైడ్ కెప్టెన్ వినత పాల్గొన్నారు.

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

పాత బాన్సువాడ రోడ్డులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పోచారం, కాసుల బాల్‌రాజ్

బాన్సువాడ/చందూర్/పోతంగల్, నవంబర్ 3: రైతులు ధాన్యాని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన బాన్సువాడ సొసైటీ పరిధిలోని బాన్సువాడ, బీర్కూర్ రోడ్డుపై కొనుగోలు కేంద్రాల్లో కాంటాలను ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు కృషి చేసిన పోచారానికి రైతుల పక్షాన సొసైటీ చైర్మన్ ఏర్వాల కృష్ణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మోహన్‌నాయక్, నార్ల ఉదయ్ గుప్తా, సొసైటీ ఉపాధ్యక్షుడు మంజుల జనార్దన్‌రెడ్డి, డైరెక్టర్లు సాయిలు, మోహన్‌రెడ్డి, బీరప్ప, కార్యదర్శి నారయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పోతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ప్రారంభించారు. చందూర్ మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పోచారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చందూర్‌లో కొన్ని అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, వాటిని పూర్తి చేసేందుకు మంత్రులతో మాట్లాడుతున్నానని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 11 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయించానని, చివరి బిల్లులు ఆగాయని వాటిని కూడా ఇప్పిస్తామని అన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఇందల్వాయి, నవంబర్ 3: మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకులంలో అవుట్ సోర్సింగ్ పద్ధతిన పని చేసేందుకు కేటరింగ్ అసిస్టెంట్ (1), మెస్ హెల్పర్ (2), శానిటేషన్‌వర్కర్ (1)(ఉమెన్), ఎలక్ట్రీషియన్ కమ్ ప్లంబర్ (1) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేటరింగ్‌లో డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులని, మెస్ హెల్పర్, శానిటేషన్ కోసం 10వ తరగతి, ఎలక్ట్రీషియన్ కమ్ ప్లంబర్ పోస్టుకు 10వ తరగతితో పాటు ఐటిఐ, పాలిటెక్నిక్ పూర్తి చేసిన వారు దరఖాస్తులను ఈనెల 12 లోగా ఇందల్వాయి ఏకలవ్య గురుకులంలో సమర్పించాలని పేర్కొన్నారు. జిల్లాలో పదో తరగతి పూర్తి చేసి, బోనాఫైడ్ సర్టిఫికెట్ ఉన్న అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. మెరిట్ ఆధారంగా నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు ప్రిన్సిపాల్ 8397947334 నంబరులో సంప్రదించాలని కోరారు. దరఖాస్తులను ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందజేయాలని కోరారు.

విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పాలంబాట

ఆర్మూర్‌టౌన్, నవంబర్ 3: ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పాలంబాట కార్యక్రమం నిర్వహించినట్లు డీఈ రాజేశ్వర్ రావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా పంట పొలాల్లో వంగిపోయిన విద్యుత్ స్థంభాలు, లూజ్‌లైన్, తెగిపోయిన సపోర్టు వైర్లను పరిశీలించి సరిచేశామన్నారు. కార్యక్రమంలో ఏడీఈ కృష్ణ, ఏఈ మనీషా, లైన్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ఆర్మూర్‌టౌన్, నవంబర్ 3 : పట్టణంలోని ఆలూర్ రోడ్డు వద్ద, వీక్లీ మార్కెట్ వద్ద నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు ఏడీఈ కృష్ణ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అవసరమైన చోట్ల నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఏఈ మనీషా, లైన్ ఇన్‌స్పెక్టర్ కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రం చేసిన కాలనీవాసులు

ఆర్మూర్‌టౌన్, నవంబర్ 3 : పట్టణంలోని విశాఖ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 'ఆదివారం అరగంట' అనే కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులు కాలనీ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త, చెదారం ఉన్న పరిసరా లను శుభ్రం చేశారు. కమిటీ సభ్యులు జక్కుల మోహన్, విశాఖ గంగా రెడ్డి, లక్ష్మీనర్సయ్య, సభ్యులు పాల్గొన్నారు.

డీవీకే స్మారక విగ్రహావిష్కరణ పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీఐఎంఎల్ – మాస్‌లైన్ నాయకులు

బోధన్, నవంబర్ 3: ఈ నెల 9న జరిగే భారత విప్లవోద్యమ కమ్యూనిస్టు నాయకుడు, ప్రజాపంథా మార్గదర్శకుడు దుర్గంపూడి వెంకట కృష్ణ (డీవీకే) స్మారక విగ్రహావిష్కరణ పోస్టర్లను ఆదివారం సాలూర మండల కేంద్రంలో సీపీఐఎంఎల్ – మాస్‌లైన్ (ప్రజాపంథా) నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేశ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐపీకేఎస్ జిల్లా నాయకులు బి.సాయిలు, జి.నాగేశ్, ఇర్షాద్, లక్ష్మణ్, గంగన్న, పోశెట్టి, రామన్న, రామారావు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

సీపీఐఎంఎల్ అమరవీరుల వారోత్సవాలు..

ఆర్మూర్‌టౌన్, నవంబర్ 3 : నవంబర్ 9న డీవీకే విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని సీపీఐ ఎంఎల్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

మోర్తాడ్, నవంబర్ 3 : ప్రమాదంలో యజమానిని కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ముంబై నుంచి ప్రత్యేకంగా వచ్చిన ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మూల్‌నివాసి మాల డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని శనివారం రాత్రి పరామర్శించిన అనంతరం మాట్లాడారు. అక్టోబర్ 15న గాండ్లపేట్‌లో అంక్సాపూర్‌కు చెందిన కారు ఢీకొని తీవ్రగాయాలై గాండ్లపేట్‌కు చెందిన ఇస్సాంపల్లి రాజేశ్వర్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. కూలీ పనులు చేసుకుని బతికే రాజేశ్వర్‌కు తల్లి, భార్య, ఇద్దరుకూతుళ్లు ఉన్నారని వారి పరిస్థితి దయనీయంగా ఉందన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


వీరన్నగుట్టలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐసీడీఎంఎస్ చైర్మన్ తారాచంద్‌నాయక్

యంచలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ డైరెక్టర్లు

బోధన్ రూరల్/రెంజల్/నవీపేట, నవంబర్ 3 : సాలూర మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ అల్లే జనార్దన్ చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి లాభసాటి ధరను పొందాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి బస్వంత్‌రావు పటేల్, గ్రామ పెద్దలు, రైతులు ఉన్నారు.

వీరన్నగుట్ట గ్రామంలో..

రెంజల్ మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలో ఆదివారం ఐసీడీఎంఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ తారాచంద్‌నాయక్, రెంజల్ విండో చైర్మన్ మొహినుద్దీన్ కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

యంచ గ్రామంలో..

నవీపేట మండలంలోని యంచ గ్రామంలో ఆదివారం నాగేపూర్ సొసైటీ డైరెక్టర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సిందే ధర్మాజీ, సాయిలు, విజయ్‌కుమార్, రాజరెడ్డి, బాబు రావు, రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎయిర్‌పోర్ట్‌కు సూపర్ లగ్జరీ బస్సు

బోధన్, నవంబర్ 3: బోధన్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ప్రయాణికుల సౌకర్యం కోసం మెదక్ మీదుగా సోమవారం నుంచి ఒక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నామని బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బోధన్‌తో పాటు వర్ని, బాన్సువాడ ప్రాంతాలకు ఈ బస్సు ద్వారా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు నేరుగా వెళ్లేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. బోధన్ నుంచి ఈ సర్వీసు సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి బాన్సువాడ, మెదక్, నర్సాపూర్, జేబీఎస్‌ల మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు రాత్రి 12 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. తిరిగి ఎయిర్‌పోర్ట్ నుంచి ఉదయం 5.15 గంటలకు బయలుదేరి బోధన్‌కు 11.10 గంటలకు చేరుకుంటుంది. బోధన్ నుంచి ఎయిర్‌పోర్ట్‌కు ఒక్కరికి చార్జి రూ.590 ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునేవారు అప్‌లో 7763 సర్వీస్ నంబర్‌తో, డౌన్‌లో 7764 సర్వీస్ నంబర్‌తో బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. అలాగే, ప్రస్తుతం ఉన్న బోధన్ – పామూరు సర్వీస్‌కు తోడు మరొక సర్వీస్‌ను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కొత్త సర్వీస్ మధ్యాహ్నం 3.45 గంటలకు బోధన్ నుంచి బయలుదేరి మర్నాటి ఉదయం 6.15 గంటలకు పామూరు చేరుకుంటుందన్నారు. అక్కడి నుంచి సాయంత్రం 7 గంటలకు బయలుదేరి ఉదయం 8.45 గంటలకు బోధన్‌కు చేరుకుంటుందని, ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించాలని డీఎం శ్రీనివాస్ కోరారు.

గద్దల రమేశ్‌కు గ్రామస్తుల అభినందన

రమేశ్‌ను అభినందిస్తున్న ముప్కాల్ గ్రామస్తులు

ముప్కాల్ నవంబర్ 3 : మండల కేంద్రానికి చెందిన గద్దల రమేశ్ (కోర్టు సూపరింటెండెంట్) ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డును జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల చేతుల మీదుగా అందుకోవడంతో ఆదివారం మండల కేంద్రంలో గ్రామస్తులు రమేశ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేశ్ మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా కుల సంఘాల సభ్యులు కట్ట మహేశ్ యాదవ్, శ్రీనివాస్, టి.సాయన్న, రమేశ్, గద్దల గంగారాం, సంతోష్, కందుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన చేపట్టాలి

మోర్తాడ్, నవంబర్ 3 : దేశంలో ఇప్పటి వరకు కులగణన ఎందుకు జరగలేదని, కులగణన చేపట్టి దాని ప్రాతిపదికన పార్లమెంట్, అసెంబ్లీలో సీట్లు కేటాయించాలని దళిత సంక్షేమ సంఘం మోర్తాడ్ మండల అధ్యక్షుడు మల్లూరి రాజారాం డిమాండ్ చేశారు. మోర్తాడ్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

బాల్కొండలో శాకాహార ర్యాలీ

బాల్కొండలో శాకాహార ర్యాలీ నిర్వహిస్తున్న నిర్వాహకులు

బాల్కొండ, నవంబర్ 3 : జగద్గురు, బ్రహ్మర్షి పితామహ స